# తెలుగు రాజకీయాలని శాసించిన శక్తి రంగా.

**రాజుపాలెం : డిసెంబర్ 26 గాయత్రి వార్తలు**

తెలుగు రాజకీయాలని శాసించిన శక్తి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని టీడీపీ సీనియర్ నేత,మండల కాపు సంఘ అధ్యక్షుడు పులిబండ్ల సాంబశివరావు అన్నారు.శుక్రవారం స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి సందరరేగా రాజుపాలెం మండలం కేంద్రంలోని స్వర్గీయ చౌక్కా పుల్లారావు,నారపుశెట్టి వెంకటేశ్వర్లు సర్కిల్ లో కూటమి నేతలు , గ్రామ పెద్దలు సమక్షంలో వంగవీటి మోహన రంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా పులిబండ్ల సాంబశివరావు లు మాట్లాడుతూ ఓ సామాన్య వ్యక్తి,శక్తి లా మారి తెలుగు రాజకీయాలకి కేరాఫ్



అడ్రస్ గా మారేరన్నారు.కాపుల హక్కుల పోరాటాలతో పాటు,అణగారిన వర్గాలకు అండగా నిలిచి జనం మెచ్చిన నేతగా చరిత్ర స ృష్టించారనీ కీర్తించారు. అప్పుడైనా,ఇప్పుడైనా,ఎప్పుడైనా వంగవీటి మోహన రంగా వెలిగించిన చైతన్య స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,జన సేన అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చూపిన బాటలో నడుస్తూ స్వచ్ఛమైన రాజకీయాలతో ముందుకు సాగుతామని సాంబశివరావు స్పష్టం చేశారు.అనంతరం అల్పాహారం అందించారు . కార్యక్రమంలో సఖినాల వలరాజు,చౌక్కా శ్రీనివాసరావు,జెట్టి కోటేశ్వరరావు, చౌక్కా రాంబాబు, రాజుపాలెం జన సేన పార్టీ అధ్యక్షుడు నారపుశెట్టి కోటేశ్వరరావు, తోట సుభాష్,దూడుకు నాగేశ్వరరావు,లేబాకుల బ్రహ్మయ్య, పొత్తూరి రామక ృష? ,బొమ్మిశెట్టి సీతా,జాన్సన్,చౌక్కా వెంకటప్పయ్య, కేదారి నాగేశ్వరరావు, గాసి శ్రీనివాసరావు,కొజ్జా వెంకటేశ్వర్లు,గుడిమెట్ల సాంబయ్య,గుమ్మా పుల్లయ్య,వాసా నాగేశ్వరరావు, జలపాటి సోమయ్య,దూడుకు శ్రీనివాసరావు,గంగాధరీ పరమేశ్వరరావు,పెండ్యాల నాగేశ్వరరావు,దండే భాగ్యలరావు, గుబిలీ శ్రీను ,దండే రాజశేఖర్, కూటమి నేతలు,కాపు సంఘ నాయకులు,వంగవీటి మోహన రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి వర్ధంతి వేడుకలు.

**నరసరావుపేట డిసెంబర్ 26 గాయత్రి వార్తలు**



స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37 వ వర్ధంతి సందరరేగా నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జి సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో వంగ వీటి మోహన్ రంగ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈ కార్యక్రమం లో దుర్గా కుమారి , షేక్ అద్రుఫ్ , అచ్చుల సాంబశివరావు , లీగల్ సెల్ బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ నాగరాజు , తిరుమల శెట్టి శ్రీనివాసరావు , ఆళ్ల శ్రీనివాసరావు , నారదాస్ వెంకటేశ్వర్లు , మేడిశెట్టి రామారావు , క్రిస్టంశెట్టి ఏడుకొండలు , తెద్ల. వెంకటేశ్వర్లు , హనుమంతరావు , యాదవ్ , చెన్ను పల్లి సాంబా , పుట్ట సాంబశివరావు , అరవపల్లి వాసు , బాలక ృష? , నాగులమీరా , గురజాల వాసు , ఆళ్ల శ్రీకాంత్ , మిరియాల సోము , నిమ్మల శ్రీనివాసరావు , అడపాల శేషు , అడపాల వెంకట్ , పసుపులేటి పార్ధసారథి , మల్లికార్జునరావు , అభిరామ్ , మనోహర్ , కొమ్మాలపాటి యేసోబ్ , కొమ్మాలపాటి మహేష్ , జక్కం నిర్మలా , అంబటి రేణుకా , జడ శ్రావణి , %ూ౨% సైదా , మాదిరే ఖాజా మొదలగు వారు పాల్గొన్నారు.

# పంచాయతీ పవన్ దగ్గరికి వెళ్తే అంతే

**డిసెంబర్ 26 గాయత్రి వార్తలు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఏదైనా విషయంపై ద ృష్టి పెట్టారంటే.. అది సాధించే వరకు వెంట పడుతూనే ఉంటారు. అది ప్రజాసంక్షేమం కావొచ్చు.. పార్టీ కార్యక్రమం కావొచ్చు. ఏదైనా తన ద ృష్టికి వస్తే.. దానిలో మంచి చెడులు విచారించి తక్షణ చర్యలు తీసుకుంటున్న సందరాేలు అనేకం ఉంటున్నాయి. ఈ క్రమంలోనే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం ప్రాంతానికి చెందిన డీఎస్పీ జయ సూర్య వ్యవహారంపై కొన్నాళ్ల కిందట పవన్ సీరియస్ అయ్యారు.ఆయన వ్యవహార శైలిపై వచ్చిన విమర్శలకు సంబంధించి నివేదిక కూడా కోరారు. స్థానిక జనసేన నాయకులను ఇబ్బంది పెట్టడం.. వేరే నేతలతో చేతులు కలపడం.. అవసరం వస్తే.. కూటమి నాయకుల పేర్లు వాడుకోవడం వంటివి జయసూర్య చేశారన్న ఆరోపణలు వచ్చాయి.ముఖ్యంగా పేకాట, బెల్టు షాపుల విషయంపై జనసేన నాయకులు నేరుగా పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో జిల్లా ఎస్పీ నుంచి పవన్ కల్యాణ్ నెల రోజుల కిందట డీఎస్పీ వ్యవహారంపై నివేదిక కోరారు.అప్పట్లో ఈ వ్యవహారం తీవ్ర చర్చకు వచ్చింది. ముఖ్యంగా ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు.. డీఎస్పీ జయసూర్యను సమర్థిస్తూ.. మాట్లాడారు. అయితే.. పవన్ కల్యాణ్ ద ృష్టికి వచ్చిన విషయాలు తనకు తెలియకపోవచ్చని చెప్పారు.జయసూర్య బాగానే పనిచేస్తున్నారని రఘురామ చెప్పారు. ఇక, ఈ వ్యవహారం అప్పట్లో కొంత చర్చకు దారి తీసినా.. తర్వాత అందరూ మరిచిపోయారు. అయితే.. తాజాగా ప్రభుత్వం కీలక నిర?యం



తీసుకుంది.భీమవరం డీఎస్పీగా ఉన్న జయసూర్యను అక్కడి నుంచి తప్పించింది. ఆయన స్థానంలో రఘు వీర్ విష? అనే డీఎస్పీని నియమించింది. ఇక, జయసూర్యకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా.. డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేసింది. దీంతో జయసూర్యకు ఎలాంటి పోస్టు ఇస్తారన్నది చూడాలి.ఇదిలావుంటే.. తప్పు చేసిన ఏ అధికారినైనా పవన్ వదిలి పెట్టకపోవడం గమనార్హం. ఇటీవల తన శాఖ పంచాయతీరాజ్‌లోనూ ఆరోపణలు ఎదుర్కొంటున్న 12 మంది అధికారులను తక్షణమే సస్పెండ్ చేయడం విశేషం.

# అంత భ్రాంతియేనా ఆశ నిరాసేన

**- మనం ఒకటి తలిస్తే దైవం మరొకటి తలుస్తాడు అన్నమాట అక్షరాల ఓజీలి రెవెన్యూ కార్యాలయంలో నిజమయింది**
**- వెన్న పడే సమయానికి కుండ పగలడం అంటే ఇదేనేమో**

**డిసెంబర్ 26 గాయత్రి వార్తలు**

తిరుపతి జిల్లా, ఓజిలి మండలం రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి కలలు, ఇక కలలుగానే మిగిలిపోతాయ ఇటీవల ఓజీ మండలం తహసిల్దార్ సస్పెండ్ కావడంతో ఆస్థానంలోకి వద్దామని కలలు కన్నా ద్వితీయ మండల స్థాయి అధికారి ఆశలన్నీ నిరాశలుగా మిగిలాయి గాల్లో కట్టుకున్న మేడలో ఒకసారిగా కుప్పకూలాయి.మండల స్థాయి అధికారి లేకపోవడంతో ఇక మండలం మొత్తం తన హస్త గతంలోకి వస్తుందని.... తన సంతకానికి విలువ పెరుగుతుందని. మండలానికి ఇక తానే రాజునని, రారాజును అని భావించిన !రాజు! ఆశల మీద నీళ్ల చల్లుతూ రెవెన్యూ




ఉన్నతాధికారులు పక్క మండలంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దారుని ఇన్చార్జిగా నియమించారుదీంతో ఓజిలి మండలంలో ద్వితీయ మండల స్థాయి అధికారి గొంతులో పచ్చి వెలగ కాయ పడ్డట్టయింది.ఎప్పటికైనా ద్వితీయ మండల స్థాయి అధికారి కల నిజమవుతుంద తన సంతకానికి విలువ పెరుగుతోందా మండలం తన హస్త గతంలోకి వస్తుంద లేక కొత్త తహసిల్దార్ నీ ఓజీలి మండలానికి నియమిస్తారా ఆవగింజంత అద ృష్టం ఉంటే కొన్ని సందరాేలో గుర్రం కూడా ఎగరొచ్చుఅలాగే ద్వితీయ మండల స్థాయి అధికారికి కొంచెం అద ృష్టం ఉంటేమండల స్థాయి అధికారి లాగా చలామణి అవ్వచ్చు కూడా మరి ఓజీలి మండలంలో ఏం జరుగుతుందో వేచి చూద్దాం

# సత్తెనపల్లిలో సిపిఐ 100 వసంతాల వేడుకలు.

**- సత్తెనపల్లిలో రెపరెపలాడిన ఎర్రజెండా**

**సత్తెనపల్లి,: డిసెంబర్ 26 గాయత్రి వార్తలు**

సత్తెనపల్లి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో శుక్రవారం కమ్యూనిస్టు నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ పార్టీ ఆవిరేవంచి 100 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా నియోజకవర్గ కార్యాలయంలో సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముసునూరు రమేష్ జెండాను ఆవిష్కరించారు. కార్యకర్తల కోలాహలం మధ్య కేకులు కట్ చేసి పండుగ వాతావరణం స ృష్టించారు.




చెంచు కాలనీలో పట్టణ కార్యదర్శి లక్ష్మి చెన్నకేశవరావు, యానాది కాలనీలో ఏఐటీ యుసీ జిల్లా ఉపాధ్యక్షుల కంబాల శ్రీనివాసు, లెనిన్ నగర్ లో నరిసేటి తాండవ క ృష? లు పార్టీ జండాలను ఎగరవేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ప్రజలకు అండగా నిలబడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలియజేశారు. కామ్రేడ్ నరిసేటి గురవయ్య ఆధ్వర్యంలో యానది కాలనీ చెంచు కాలనీ, లెనిన్ నగర్ లలో 300 మంది పేదలకు ఇళ్లస్థలాలు ఇప్పించి ఇల్లు కట్టించడమైనదని నాయకులు వివరించారు. గురవయ్య పోరాట సూర్తేని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ముట్టే రాంబాబు, సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆర్ శేషయ్య, పొన్నూరు రోశయ్య , వెంకాయమ్మ, మన్యం నరసింహారావు, ఆవుల వెంకటేశ్వర్లు, జంపని నరసింహారావు, పోతురాజు, ఆవుల ఆనంద్, యువజన సంఘ నాయకులు ఎన్ శ్రీను, ఎన్ హనుమయ్య, కంబాల వెంకయ్య శ్రీహరి, డాక్టర్ సోహెల్, కంబాల ఆనంద్ యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ న్ని మర్యాదపూర్వకంగా కలిసిన ముంతాజ్.

**పెదకూరపాడు డిసెంబర్ 26 గాయత్రి వార్తలు**



నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ని జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు,గా నూతనంగా ఎన్నికైన షేక్ ముంతాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనకి అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే కి క ృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకులకు అవకాశం కల్పించి మంచి మంచి పదవులు అందిస్తూ కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి పదవులను మన నాయకులకు అందించామన్నారు. మీకు ఇచ్చిన పదవితో బాధ్యతాయుతంగా కష్టపడి పని చేసి పార్టీకి మరింత పేరు తీసుకురావాలని ముంతాజ్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, సొసైటీ చైర్మన్ ఏటుకూరు రత్నకుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబిరెడ్డి, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ రామగోపాల్ రావు, మాజీ ఎంపీపీ గల్ల బాబురావు,డీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మైనారిటీ నాయకులు మస్తాన్ షరీఫ్,దిలీప్, మలాట్ రఫీ ముస్లిం మైనార్టీ పెద్దలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

# సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ పరిశీలించారు.

**గుంటూరు : డిసెంబర్ 26 గాయత్రి వార్తలు**

జిల్లాలోని నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మినేని కోల్డ్ స్టోరేజ్ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై తీవ్రమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఒక కారును వెనుక వస్తున్న ఒక ట్రావెల్స్ బస్సు వెనుక నుండి బలంగా ఢీ కొట్టిన ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మ ృతి చెందగా, మరో ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు హైవే పెట్రోలింగ్ సిబ్బంది తక్షణమే ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అత్యవసర చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మ ృతదేహాలను కారులో నుంచి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. జిల్లా ఎస్పీ సంఘటనా స్థలాన్ని సందర్శించి, ప్రమాదం జరిగిన తీరును సమగ్రంగా పరిశీలించారు. మ ృతులు మరియు క్షతగాత్రుల వివరాలను తెలుసుకొని, గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై నల్లపాడు సీఐ వంశీధర్ ద్వారా సమాచారం సేకరించారు. భవిష్యత్తులో ఇటువంటి రోడ్డు ప్రమాదాలు పునరావ ృతం కాకుండా ఉండేందుకు, జాతీయ రహదారి అథారిటీ అధికారుల



సహకారంతో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ నల్లపాడు సీఐ వంశీధర్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# భీమవారిపాలెంలో ఘనంగా వంగవీటి వర్ధంతి వేడుకలు



బాపట్ల: డిసెంబర్ 26 గాయత్రి వార్తలు
పట్టణంలోని భీమావారిపాలెంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, జనసేన నాయకులు తులసీ కుమారి, విన్నకోట సురేష్ ,అంజనేష్ ,జిట్టా శ్రీనివాసరావు తెలుగుదేశం జనసేన నాయకుడు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి.




బాపట్ల: డిసెంబర్ 26 గాయత్రి వార్తలు
జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ను మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లో కలిసి మొక్కను అందించారు. అనంతరం సంబంధితశాఖ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# రేపు కలెక్టరేట్ లో ఎస్సీ,ఎస్టీల కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావు పేట, డిసెంబర్ 26 గాయత్రి వార్తలు
రేపు ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ క ృతిక శుక్లా వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీలు, ఎస్టీలు ప్రత్యేక పరిష్కార వేదికను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.



# కుక్క కాటుకు గురైన మహిళకు సిహెచ్ సి లో ప్రధమ చికిత్స.



అమరావతి: డిసెంబర్ 26 గాయత్రి వార్తలు
దిడుగు గ్రామంలో కుక్క కాటుకు గురైె మహిళ అమరావతి సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు. ఇన్చార్జ్ డాక్టర్ తక్షణమే ప్రథమ చికిత్స అందించారు. గ్రామంలో వీధి కుక్కలు అధికంగా జరుగుతూ ఎక్కువమంది కుక్కకాటుకు బలవుతున్నారని వారి బంధువులు ఆరోపించారు. పంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను పట్టుకుని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# ప్రజలు స్వఛరేదంగా గెలిపించిన సర్పంచ్

## గొర్రె శ్రీనివాస్ ని సన్మానించిన సిఐటియు నాయకులు

డిసెంబర్ 26 గాయత్రి వార్తలు
ఇటీవల జరిగిన ఎన్నికలలో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచన కోట గ్రామ సర్పంచిగా ప్రజలు స్వఛరేదంగా విరాళాలు ఇచ్చి గెలిపించిన సర్పంచ్ అభ్యర్థి గొర్రె శ్రీనివాస్ ని సిఐటియు జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య,బండ్ల స్వామి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కార్మిక కర్షక భవన్ లో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏ గ్రామంలో చూసిన బీరు బిర్యానీ డబ్బు మద్యం ఏరులై పారయని చుంచన కోట గ్రామంలో నిలబడిన అభ్యర్థులు సైతం ప్రజల నుండి ఓట్లు రాబట్టుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేసినారు కానీ ఆ



గ్రామంలో ఎలాంటి రూపాయి ఖర్చు పెట్టకుండా ప్రజా సేవనే తన కర్తవ్యమని నమ్ముకున్న గొర్రె శ్రీనివాస్ ని ఆ గ్రామ ప్రజలు ఆదరించి 384 ఓట్ల మెజారిటీతో గెలిపించారని అన్నారు. శ్రీనివాస్ గత 15 సంవత్సరాల నుండి ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలలో భాగస్వామిగా ఉంటూ గతంలో ఆ గ్రామ వార్డు సభ్యునిగా గెలిచి ఉప సర్పంచిగా చేసినారు అనంతరం ఒకసారి సర్పంచుగా మరొకసారి ఎంపీటీసీగా పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి జరిగిన ఎన్నికలలో సర్పంచి అభ్యర్థిగా ఎర్రజెండా సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడంతో ఆ గ్రామంలోని ప్రజలు, వ్యాపారులు, మేధావి వర్గం,యువత స్వఛరేదంగా ఎన్నికల ఖర్చు కోసం విరాళాలు సైతం ఇచ్చి ఓటు వేసి గెలిపించినారని ఎన్నికలంటేనే మద్యం,డబ్బు అనే పరిస్థితి చూస్తున్న ఈ రోజులలో నీతి నిజాయితీగా ఉండే అభ్యర్థిని గెలిపించి ఆ గ్రామ ప్రజలు చరిత్ర స ృష్టించారని ఈ సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చారని ఈ గెలుపు ప్రజాస్వామ్యంలో ఎన్నికల విధానానికి ఆదర్శప్రాయ మని వీరిని సూర్తిగా తీసుకొని రానున్న రోజులలో ఎన్నికలలో ఇలాంటి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇచ్చి ఈ విధమైన తీర్పు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సందటి రంగారెడ్డి, కర్రె బాబురావు,లింగరి యాదగిరి పాల్గొన్నారు.

# శతజయంతి ఉత్సవాల సందరరేగా పల్లె పల్లెలో రెపరెపలాడిన ఎర్రజెండా

**- జనవరి 18న ఖమ్మంలో జరిగే శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి : సిపిఐ**

డిసెంబర్ 26 గాయత్రి వార్తలు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాలు పూర్తి చేసుకునీ 101 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందరరేగా ఈరోజు అశ్వారావుపేట మండలంలో అన్ని గ్రామ శాఖలలో సిపిఐ అరుణ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. గత శతాబ్ది కాలంగా ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలను, పోరాటాలను చేస్తూ ఎటువంటి అధికారం లేకపోయినా ప్రజలతో మమేకమై పనిచేస్తూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ముందుకు సాగుతూ వస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీని అని సిపిఐ పార్టీ శ్రేణులు వాపోతున్నాయి. భారత స్వాతంత్రోద్యమం,తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమాలలో ముఖ్య భూమిక పోషించి తమదైన ముద్రను ఏర్పరచుకొన్న ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుంది. భారతదేశ చరిత్రలో ఏ పార్టీకి లేని ఈ వందేళ్ళ చరిత్ర ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే దక్కుతుంది. ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈ వంద ఏళ్ల చరిత్ర ఈ సందరరేగా నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని సిపిఐ పార్టీ ఆఫీసులో సిపిఐ జెండాను సిపిఐ మండల ఇంచార్జ్ గన్నిన రామక ృష? ఆవిష్కరించడం జరిగింది. శతజయంతి ఉత్సవాలు డిసెంబర్ 26న ఖమ్మం నడిబొడ్డున భారీగా లక్షలాదిమందితో జరగాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాలవల్ల జనవరి 18 కి ఆఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు నిర?యించాయి. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, ఏఐటీయూసీ నాయకులు పి.చెన్నారావు, శ్రీను, రామక ృష? మరియు కార్మిక వర్గాల నాయకులు, సిపిఐ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పీడీఎస్ రైస్ ను తరలిస్తున్న రెండు లారీలను, డ్రైవర్లను రిమాండ్ కు పంపించిన పోలీసులు..

డిసెంబర్ 26 గాయత్రి వార్తలు
జనగామ జిల్లా:పాలకుర్తి మండలం,వల్మిడి క్రాస్ రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా రెండు లారీలు వాటి నంబర్ల 1)%ఞూ 16 ా 1688, 2) ఞూ 28ఖూ% 7432 ల లో అనుమానాస్పదంగా బియ్యం రవాణా చేస్తుండగా పట్టుకుని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ కు అప్పగించి అవి పీడీఎస్ రైస్ అవునో కాదో తెలుసుకునగా అవి ప్రభుత్వం సరఫరా చేసే పీడీఎస్ రైస్ అని నిర్ధారణ కావడంతో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు మేరకు సదరు లారీ జార?ండ్ కు చెందిన డ్రైవర్ లపై,ఐతే కృష్ణ, ఐతే శ్రీకాంత్ హైదరాబాద్ కు చెందిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి ఈ రోజు డ్రైవర్లను రిమాండ్ కు పంపించిన పోలీసులు.పరారీ లో ఉన్న ఐతే కృష్ణ,ఐతే శ్రీకాంత్ లు ఖమ్మం జిల్లా మధిర నుండి మహారాష్ట్రకు బియ్యం తరలిస్తున్నారని తెలిసి పట్టుకున్నమని,మొత్తం పీడీఎస్ బియ్యం 370 క్వింటాళ్ళు వాటి విలువ సుమారు సుమారు 16 లక్షలు ఉంటుందని,త్వరలోనే పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.




# తెలుగు రాజకీయాలని శాసించిన శక్తి రంగా.



రాజుపాలెం : డిసెంబర్ 26 గాయత్రి వార్తలు
తెలుగు రాజకీయాలని శాసించిన శక్తి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని టీడీపీ సీనియర్ నేత,మండల కాపు సంఘ అధ్యక్షుడు పులిబండ్ల సాంబశివరావు అన్నారు.శుక్రవారం స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా రాజుపాలెం మండలం కేంద్రంలోని స్వర్గీయ చౌక్కా పుల్లారావు,నారపుశెట్టి వెంకటేశ్వర్లు సర్కిల్ లో కూటమి నేతలు , గ్రామ పెద్దలు సమక్షంలో వంగవీటి మోహన రంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పులిబండ్ల సాంబశివరావు లు మాట్లాడుతూ ఓ సామాన్య వ్యక్తి,శక్తి లా మారి తెలుగు రాజకీయాలకి కేరాఫ్ అడ్రస్ గా మారేరన్నారు.కాపుల హక్కుల పోరాటాలతో పాటు,అణగారిన వర్గాలకు అండగా నిలిచి జనం మెచ్చిన నేతగా చరిత్ర సృష్టించారనీ కీర్తించారు. అప్పుడైనా,ఇప్పుడైనా,ఎప్పుడైనా వంగవీటి మోహన రంగా వెలిగించిన చైతన్య స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,జన సేన అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చూపిన బాటలో నడుస్తూ స్వచ్ఛమైన రాజకీయాలతో ముందుకు సాగుతామని సాంబశివరావు స్పష్టం చేశారు.అనంతరం అల్పాహారం అందించారు . కార్యక్రమంలో సఖినాల వలరాజు,చౌక్కా శ్రీనివాసరావు,జెట్టి కోటేశ్వరరావు, చౌక్కా రాంబాబు, రాజుపాలెం జన సేన పార్టీ అధ్యక్షుడు నారపుశెట్టి కోటేశ్వరరావు, తోట సుభాష్,దూడుకు నాగేశ్వరరావు,లేబాకుల బ్రహ్మయ్య, పొత్తూరి రామకృష్ణ ,బొమ్మిశెట్టి సీతా,జాన్సన్,చౌక్కా వెంకటప్పయ్య, కేదారి నాగేశ్వరరావు, గాసి శ్రీనివాసరావు,కొజ్జా వెంకటేశ్వర్లు,గుడిమెట్ల సాంబయ్య,గుమ్మా పుల్లయ్య,వాసా నాగేశ్వరరావు, జలపాటి సోమయ్య,దూడుకు శ్రీనివాసరావు,గంగాధరీ పరమేశ్వరరావు,పెండ్యాల నాగేశ్వరరావు,దండే భాగ్యలరావు, గుబిలీ శ్రీను ,దండే రాజశేఖర్, కూటమి నేతలు,కాపు సంఘ నాయకులు,వంగవీటి మోహన రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.